సదాశివనగర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

లింగంపేటలో బీఆర్ఎస్ ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిచ్కుందలో..

మాచారెడ్డి ఎక్స్‌రోడ్‌లో ..

ఎల్లారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

గాంధారిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు..

నాగిరెడ్డిపేటలో బీఆర్ఎస్ శ్రేణులను సముదాయిస్తున్న పోలీసులు

బాన్సువాడలో..

కామారెడ్డిలో..

రామారెడ్డిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రైతు 'భక్ష' పాతి కాంగ్రెస్

తాడ్వాయిలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యాఖ్యలపై ఆగ్రహం

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల దిష్టిబొమ్మల దహనం, రాస్తారోకోలు

ఎల్లారెడ్డి రూరల్/ బిచ్కుంద/ నాగిరెడ్డిపేట/ రామారెడ్డి/ లింగంపేట/కామారెడ్డి, భిక్కనూరు/ రాజంపేట్/ మాచారెడ్డి/ బాన్సువాడ, అక్టోబర్ 20: రైతు పక్షపాతిని అని చెప్పుకొని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్.. రైతు భక్షపాతిగా మారిం దని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. రైతు బంధు ఇప్పట్లో ఇచ్చేది లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆది వారం బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు జిల్లావ్యా ప్తంగా ఆందోళనలు చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దిష్టిబొమ్మలను దహనం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానా లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. వానకాలం పంటకు సైతం వెంటనే రైతుబంధు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిలోని తెలంగాణ ప్రాంగణం వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. అనంతరం సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎల్లా రెడ్డి మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సిం హులు, నాయకులు శ్రావణ్‌కుమార్, ఇమ్రాన్, ఎరుకల సాయిలు, నాగం సురేందర్, కోర్న నారా యణ, బబ్లూ, నాగం రాజయ్య, గొలి వసంతం, అబ్దుల్ అలీ, గంగారెడ్డి, అరవింద్, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుందలోని బాన్సువాడ – బిచ్కుంద ప్రధాన రహదారిపై నాయకులు, రైతులు ధర్నా చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నాల్చర్ రాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, డాక్టర్ రాజు, బొమ్మల్ లక్ష్మణ్, రాంచం దర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ధర్నా నిర్వహించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు శివాజీరావు, రెడ్డిరాజు, సయ్యద్ ముస్తాఫా, నాగ్లూర్ మల్లేశ్, దుర్గం శివాజీ, జింగురు సురేశ్, పత్తి సాయిలు, తూర్పు సంతోష్, బల్వంత్‌రావు, రొడ్డోళ్ల గంగాధర్, రవీందర్, సాయిబాబా, పల్లెలమడుగు శంకర్, ప్రేమ్‌దాస్, చందర్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.

రైతులను ఆదుకునే వరకూ బీఆర్ఎస్ పోరాటం ఆగదని నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాగిరెడ్డిపేట లోని బోధన్ – హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆందోళనకారులను పక్కకు పంపించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండ లాధ్యక్షుడు సిద్ధయ్య, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరాల మాజీ మండలాధ్యక్షులు కృష్ణ, శ్రీనివాస్, నాయకులు దుర్గారెడ్డి, రాజిరెడ్డి, సంతోష్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, కాంత్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, వంశీగౌడ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డిలో బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు గురజాల నారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రామారెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు భానూరి నర్సారెడ్డి, నాయకులు పడిగెల శ్రీని వాస్, ల్యాగల మహిపాల్, రాజేందర్, పర్వారెడ్డి రెడ్డి మల్లేశ్, గడ్డం రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. సదాశివనగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొ మ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, సదాశివనగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కమలాకర్‌రావు, గడీల భాస్కర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మంగ్యానాయక్, మర్కంటి బుచ్చయ్య, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొ న్నారు.

లింగంపేటలోని కామారెడ్డి – ఎల్లారెడ్డి రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తా రోకో చేపట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, పట్టణ అధ్యక్షుడు సాయిరాం, నాయకులు యూసుఫ్, నర్సిం హులు, మహిపాల్‌రెడ్డి, మల్లయ్య, పండరి, లక్ష్మణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గడిచిన వర్షకాలం రైతుబంధు డబ్బులు వేయమని శనివారం ప్రభుత్వం తరుపున వ్యవ సాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రైతులను మోసం చేస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ పిలుపు మేరకు ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు గోపీగౌడ్, కుంబాల రవియా దవ్, గరిగంటి లక్ష్మీనారాయణ, నజీరొద్దీన్, కృష్ణా జీరావు, కాసర్ల స్వామి, బల్వంత్ రావు, భాను ప్రసాద్, మల్లేష్ యాదవ్, సుమిత్రా నంద్, గంగా ధర్, దుబ్బాక ప్రసాద్, లద్దూరి కృష్ణ యాదవ్ తది తరులు పాల్గొన్నారు.

రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌర స్తాలో రైతుబంధు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొ మ్మను దహనం చేశారు. కార్యకరమంలో మండల బీఆర్ఎస్ నాయకులు బాక్కాజి బల్వం తరావు, నల్లవెల్లి అశోక్, జూకంటి మోహన్‌రెడ్డి, కమలాకర్‌రావు, చింతల స్వామి, మచ్చ భాస్కర్ , నర్మల్ల రాజు, ఆముదాల రమేష్, దుబ్బని శ్రీకాంత్, నర్సింలు, శ్రీను తదితరులు పాల్గొ న్నారు.

మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయ కులు కామారెడ్డి–సిరిసిల్లా రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రైతుభరోసా నిధులు ఇవ్వడంలో ప్రభుత్వం అలసట వహిస్తున్నదని నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పగ డాల బాల్‌చంద్రం, రాజాగౌడ్, హంజినాయక్, గోవిందర్‌రెడ్డి, బూస శ్రీను, బెల్లపు చంద్రం, రమే శ్‌గౌడ్, పైడాకుల రాములు, తోకల కిషన్ తదిత రులు పాల్గొన్నారు.

రైతులకు అమలుకు యోగ్యం కాని హామీలను ఇచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తున్న దని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఎద్దేవా చేశారు. ఈ వర్షాకా లంలో రైతుభరోసా ఇవ్వమని స్వయంగా వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్ప డంతో దీనికి నిరసనగా బాన్సువాడ పట్టణంలో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రైతు నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోచి గణే శ్, రమేశ్ యాదవ్, చాకలి సాయిలు, అఫ్రోజ్, టే కుల సాయిలు, నర్సింహులు గౌడ్, శేఖర్, భాస్క ర్, శివసూరి, మహేశ్ తదితరులు ఉన్నారు.

రైతుభరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పా ర్టీ నాయకులు డిమాండ్ చేశారు. భి క్కనూరులో పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దిష్టిబొమ్మ ద హనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కామారెడ్డిలో..

భూమిపూజకు రావాలని ఆహ్వానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 20: ఎల్లారెడ్డిలో టీఎన్జీవోస్ భవన నిర్మాణ భూమిపూజకు రావాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రా వును టీఎన్జీవోస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఎల్లారెడ్డి యూ నిట్ అధ్యక్షుడు మహిపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి, మొక్కను అందజేశారు. కార్యాలయ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వారాల చరణ్, రవీందర్, రాజాగౌడ్, శ్రీకాంత్, అరుణ్, పలువురు ఉద్యోగులు ఉన్నారు.

బాధితుడి కుటుంబానికి ఆర్థికసాయం

భిక్కనూరు, అక్టోబర్ 20 : మండలంలోని తిప్పాపూర్ గ్రామా నికి చెందిన ఏనుగు భాస్కర్ రెడ్డి ఇటీవల గుండెపోటు తో మృతి చెందగా అతని చిన్ననాటి మిత్రులు 1990–1991 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అదివారం బాధితుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు రూ.51,000 ఆర్థిక సాయం అందించారు.

గౌరారంలో బోనాల పండుగ

గాంధారి, అక్టోబర్ 20: మండలంలోని గౌరారం గ్రామస్తులు ఆదివారం గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. గ్రామంలోని 18కులాల మహిళలు ఇంటికి ఒకబోనంతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవ తలైన గజ్జలమ్మ, పోశమ్మ, మైశమ్మ, లగ్గాల పోశ మ్మకు సమర్పించి, మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామంలో సందడి వాతావరణం నెలకొన్నది.

బోనాలను ఊరేగిస్తున్న గౌరారం గ్రామస్తులు

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

గాంధారి, అక్టోబర్ 20: మండలంలోని మేడిపల్లి గ్రామంలో నూత నంగా నిర్మించిన శ్రీ కోదండరామాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన ఆదివారం రెండో రోజు కొనసాగింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహ న్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు పరమేశ్, ఆకుల లక్ష్మణ్, నాయకులు తూర్పు రాజు, మమ్మాయి సంజీవ్, ముకుంద్ రావు, తాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

లారీ, బైకు ఢీ : ఒకరు దుర్మరణం

భాస్కర్(ఫైల్)

గాంధారి, అక్టోబర్ 20: లారీ, బైకు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందిన ఘటన గాంధా రిలో ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై ఆంజ నేయులు తెలిపిన వివరాల ప్రకారం.. మండ లంలోని నాగ్లూర్ గ్రామానికి చెందిన భాస్కర్(42) కామారెడ్డి నుంచి బైకుపై వస్తుం డగా.. గాంధారిలో వెనుక నుంచి లారీ ఢీకొ ట్టింది. దీంతో భాస్కర్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు. లారీ చడ్మల్ గ్రామ సమీపంలో మైనింగ్ మట్టిని తరలిస్తున్నదని స్థానికులు తెలిపారు. మట్టిని తరలించే లారీ లతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు ధ్వంసం అవు తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పాముకాటుతో మహిళ మృతి

లింగంపేట, అక్టోబర్ 20: మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన మల్లయల గంగవ్వ (75) పాముకాటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు ఆదివారం తెలిపారు. గంగవ్వకు ఇంటి వద్ద పాము కాటు వేసింది. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కామా రెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది

దామోదర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కామారెడ్డి, అక్టోబర్ 20 : పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శిగా దామోదర్ రెడ్డి నూ తనంగా నియమితులైన సం దర్భంగా ఆదివారం జిల్లా కేం ద్రంలోని ఈఎస్ఆర్ గార్డెన్ లో అభినందన సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. దామో దర్ రెడ్డి మాట్లాడుతూ.. జి ల్లా ఉపాధ్యాయులు అందిం చిన సహకారం మరువలేనిద ని, ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని అన్నారు.అదే వి ధంగా ఉపాధ్యాయుల సమ స్యల సాధనలో ముందు ఉం టానని తెలిపారు. కార్యక్ర మంలో పీఆర్టీయూ జిల్లా అ ధ్యక్షుడు కుశాల్, వంగ మ హేందర్ రెడ్డి, ఉపాధ్యాయు లు, తదితరులున్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

కామారెడ్డి, అక్టోబర్ 20 : జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని ఆదివారం కా మారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన వ సతి, ఇతర మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలు సుకున్నారు. విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించా లన్నా రు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.

మొబైల్ ఫోన్ అందజేత

మాచారెడ్డి, అక్టోబర్ 20 : పాల్వంచ మండలంలోని ఇ సాయిపేట గ్రామానికి చెందిన చంద్రం ఫోన్ పోగొట్టు కున్నాడు. బాధితుడు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై అనిల్ సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్‌ను బాధితుడికి ఆదివారం అందజేశారు.

గ్రంథాలయ చైర్మన్‌గా చంద్రకాంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

బాధ్యతలు తీసుకుంటున్న చంద్రకాంత్‌రెడ్డి

కామారెడ్డి, అక్టోబర్ 20 : కామారెడ్డి జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్‌గా మద్ది చంద్రకాంత్‌రెడ్డి ఆదివారం ప్రమా ణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్య క్రమానికి ము ఖ్య అతి థిగా జిల్లా ఇన్‌చార్జి, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభు త్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎం పీ సురేశ్ షట్కర్ పాల్గొని మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బ లహీన వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పిస్తున్నదని, ఎన్ని కల్లో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరుస్తామని తెలిపారు. అనంతరం నూతన గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి జిల్లా గ్రంథాలయంలో వేద పండితుల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకరిం చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, సుభాశ్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

విఠల్‌వాడిలో హరినామ సప్తాహం

పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 20: మండలంలోని విఠల్‌వాడిలో హరి నామ సప్తాహం కొనసాగుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం సద్గురు తుకారాం మహరాజ్ గాథ పూజను నిర్వహించారు. హరి భక్త పారాయణ్ బాలూ మహరాజ్ భక్తులకు ప్రవచనాలు చేశారు. సప్తాహ సంపూర్ణ కార్యక్రమం సోమవారం ఉంటుందని, అన్నప్రసాద వితరణ చేస్తామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనా లని గ్రామస్తులు కోరారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థులు

మాచారెడ్డి, అక్టోబర్ 20 : పాల్వంచ మండలంలోని ఫరీద్‌పేట జడ్పీహెచ్ ఎస్ పాఠశాలకు చెందిన కమ్మరి నీరజ్, కోంపల్ల శీధిక అనే విద్యార్థులు అండర్–17 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి తెలిపారు. నవంబర్ 3 నుంచి మహబుబ్‌నగర్ జి ల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనన్నుట్లు తెలిపారు.

కొత్తాబాదిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 20 : బుడిమి సొసైటీ పరిధిలోని కొత్తాబాది గ్రామంలో ఆదివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు గంగుల గంగారాం, స్థానిక నాయకులు, రైతుల తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సొ సైటీ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు సాయాగౌడ్, మల్లారెడ్డి, సలీం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పండరిపూర్ పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడ, అక్టోబర్ 20 : బాన్సువాడ నుంచి మహారాష్ట్రలోని పండరిపూర్ వరకు ఈ నెల 28 నుంచి చేపట్టనున్న మహాపాదయాత్ర కార్యక్రమ కర ప త్రాలను ఆదివారం పట్టణంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కా సుల బాల్‌రాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

అయ్యప్ప విగ్రహాలకు విరాళం

మద్నూర్, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధా నంలో అయ్యప్ప, సుబ్రహ్మణ్యం, గణపతి విగ్రహాల కోసం గ్రామా నికి చెందిన బంటువార్ మనోజ్‌కుమార్ రూ.లక్ష విరాళాన్ని అందజే శారు. సన్నిధానంలోని విగ్రహాలు ఇటీవల చోరీకి గురయ్యాయి. మాల ధారణ తేదీలు సమీపిస్తుండడంతో విగ్రహాల కోసం అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆదివారం సమావేశం ఏర్పాటుచేశారు. దీంతో మనో జ్‌కుమార్ తనవంతుగా విరాళాన్ని అందజేశారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు హన్మాండ్లుస్వామి, డాక్టర్ బండివార్ విజయ్‌కు మార్, లక్ష్మణ్, రాజు, నాందేవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల నిర్మాణం చేపట్టాలని వినతి

రామారెడ్డి, అక్టోబర్ 20: సదాశివనగర్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరుతూ ఎస్సీ సెల్ జిల్లా అధ్య క్షుడు మద్దెల భాగయ్య కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మదన్‌మో హన్‌రావును ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. నిరుపేద లైన దళితులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఎస్సీ సెల్ మండలాధ్య క్షుడు నవీన్, సురేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, MADAVENI THIRUMALA (Old Name) Changed my surname/Name as MADAVEDI THIRUMALA (New Surname/ Name) W/o. MADAVEDI SUDHEER KUMAR R/o. H.No. 5-53, Vil: Donkal, Mdl:Morthad, Dist. Nizamabad

NTZ-340329

CHANGE OF NAME

★I, MADAVENI SUDHEER KUMAR (Old Name) Changed my surname/Name as MADAVEDI SUDHEER KUMAR (New Surname/ Name) S/o. MADAVEDI BAJANNA R/o. H.No. 5-53, Vil: Donkal, Mdl:Morthad, Dist. Nizamabad

NTZ-340329

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

తాత్కాలికంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పోచారం, కాసుల

బాన్సువాడ, అక్టోబర్ 20 : పట్టణంలో ఆది వారం మాతా శిశు దవాఖానలో రోగుల సౌక ర్యార్థం నిర్మిస్తున్న తాత్కాలిక షెడ్డు నిర్మాణ ప నులను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మె ల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండ స్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి పరిశీలించారు.

గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్

కామారెడ్డి, అక్టోబర్ 20 : పట్టణంలో ఒక గు ర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి డబ్బులు డిమాం డ్ చేసిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసు కుంది. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వి వరాల ప్రకారం.. పట్టణానికి చెందిన రవికు మార్ అనే వ్యక్తికి ఒక గుర్తు తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసి మీ కూతురు డ్రగ్స్ కేసులో ఇన్వాల్వ్ అయింది, ఆమెను అరెస్టు చేసి ముం బై తీసుకె ళ్తున్నాము, నువ్వు వెంటనే డబ్బులు ఇవ్వకపోతే నీ కూతురు నీకు ఇంకా దక్కదు అ ని బెదిరించాడని అన్నారు. బాధితుడు పోలీసు స్టేషన్‌కు వచ్చి జరిగిన విషయాన్ని చెప్పగా ఆ వ్యక్తి ఫోన్ చేయగా ఆ వ్యక్తి ఫేక్‌పర్సన్ అని గ్ర హించి అతని నెంబర్ బ్లాక్‌లో పెట్టి ఆ తర్వాత అమ్మాయికి ఫోన్ చేయగా తాను చదువుతున్న ప్రదేశంలోనే ఉన్నట్టు, ఎవరూ ఆమెను తీసు కువెళ్లడం లేదని తేలిందని అన్నారు. కనుక పట్టణంలో ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మేము పోలీసులం అని చెప్పి డబ్బులు ఇవ్వమని బెదిరిస్తే వెంటనే 1930 నెంబర్‌కు లేదా 100 నెంబర్‌కు గాని డయల్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు.